మారేడ్‌పల్లిలో ఓటు వేసిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న రాచకొండ సీపీ తరుణ్ జోషి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లు అనుదీప్ దురిశెట్టి, గౌతమ్, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి

ఓటేసిన ప్రముఖులు

ఓటు హక్కు బాధ్యతను వినియోగించుకున్న ప్రముఖులు

సినీ, రాజకీయ, విద్యా, వ్యాపార, వైద్య రంగ నిపుణులు

సిటీబ్యూరో, మే 13 (నమస్తే తెలంగాణ)/బంజారా హిల్స్/మణికొండ: నగరంలో లోక్ సభ ఎన్నికల వాతావరణం సందడిగా సాగింది. ఓటు హక్కును సినీ, రాజకీయ, విద్యా, వైద్య రంగ ప్రముఖులు వినియోగించుకున్నారు. ప్రముఖులంతా ఉదయం ఏడు గంటల నుంచే పోలింగ్ కేంద్రాలకు చేరుకొని క్యూలో నిల్చొని తమ బాధ్యతను నిర్వర్తించారు. ఎస్సార్ నగర్‌లోని పోలింగ్ బూత్‌లో తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో మెగాస్టార్ చిరంజీవి, రాంచరణ్ కుటుంబ సభ్యులు, బీఎస్ఎన్ఎల్ పోలింగ్ బూత్‌లో అల్లు అర్జున్, షేక్‌పేట ఇంటర్నేషనల్ స్కూల్‌లో దర్శకుడు రాజమౌళి దంపతులు, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో మహేష్ బాబు కుటుంబ సమేతం, జూబ్లీహిల్స్‌లోని ఓబుల్ రెడ్డి స్కూల్‌లో జూనియర్ ఎన్టీఆర్ దంపతులు, గచ్చిబౌలి ప్రభుత్వ పాఠశాలలో హీరో నాని దంపతులు, జూబ్లీహిల్స్ రోడ్ నం.45లోని వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌లో నాగచైతన్య ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇంకా, ఫిల్మ్‌నగర్ కల్చరల్ కేంద్రంలో మంచు మోహన్‌బాబు, రాజేంద్ర ప్రసాద్, విష్ణు, మనోజ్, లక్ష్మీ మంచు, రాఘవేంద్రరావు, కళ్యాణ్ రామ్, దిల్‌రాజు, విజయశాంతి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

నందినగర్‌లో కేటీఆర్..

బంజారాహిల్స్ రోడ్ నం.14లోని నందినగర్ పోలింగ్ కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, భార్య శైలిమ, కొడుకు హిమాంశుతో కలిసి సోమవారం మధ్యాహ్నం ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో ప్రాధాన్యత ఉన్నదని, ప్రతి ఒక్కరు బయటకు వచ్చి ఓటుహక్కు వినియోగించుకున్నప్పుడే సరైన నాయకులు ఎన్నికవుతారని పేర్కొన్నారు. తెలంగాణ తెచ్చిన నాయకుడికే తాను ఓటేశానని పేర్కొన్నారు.

అధికారులు.. రాజకీయ ప్రముఖులు..

లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పలువురు అధికారులు, విశ్రాంత అధికారులతో పాటు రాజకీయ ప్రముఖులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. జూబ్లీహిల్స్ ప్రశాసన్ నగర్‌లో సెరికల్చర్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఓటు వేయగా, డీజీపీ రవిగుప్తా ఎంపీ, ఎమ్మెల్యే కాలనీలో ఓటు వేశారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఎంపీ, ఎమ్మెల్యే కాలనీలో కుటుంబ సమేతంగా ఓటు వేశారు. గ్రేటర్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యులు కే.కేశవరావు, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ బంజారాహిల్స్ రోడ్ నం.12లోని ఎన్‌బీటీనగర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ బంజారాహిల్స్ రోడ్ నం.14లోని శ్రీ వెంకటేశ్వరనగర్ బస్తీలో ఓటు వేశారు.

రాజేంద్రనగర్‌లో పలువురు..

పలువురు సినీ నటీ, నటులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడ హైదరాబాద్ పీజీ కళాశాల ప్రాంగణంలోని పోలింగ్ కేంద్రంలో ప్రముఖ సినీనటుడు జగపతి బాబు, మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మిమిక్రీ ఆర్టిస్టు శివారెడ్డి దంపతులు, బలగం సినీ దర్శకుడు వేణు, శివబాలాజీ దంపతులు, గ్రేటర్ మాజీ కమిషనర్ సోమేశ్ కుమార్ తన ఓటు హక్కును రాజేంద్రనగర్ డివిజన్‌లో దంపతులు ఇద్దరు వినియోగించుకోగా, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ తన ఓటుహక్కును మైలార్‌దేవపల్లి డివిజన్‌లో వినియోగించుకున్నారు. వివిధ పార్టీల నుంచి కార్పొరేటర్ అభ్యర్థులు ఆయా డివిజన్లలో వారి ఓటుహక్కును వినియోగించుకున్నారు.

నందినగర్ పోలింగ్ కేంద్రం బయట ఓ చిన్నారి వంక ఆసక్తిగా చూస్తూ ఉత్సాహంగా పలకరిస్తున్న కేటీఆర్

బోయిన్‌పల్లిలోని సెయింట్ పీటర్ స్కూల్లో ఓటేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి



గచ్చిబౌలిలో ఓటేసిన భారత బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, భార్య లక్ష్మి

మాదాపూర్‌లో ఓటేసిన సినీ నటుడు శ్రీనివాస్ రెడ్డి, కుటుంబ సభ్యులు

మణికొండ జెడ్పీ పాఠశాలలో ఓటేసిన కుటుంబ సభ్యులతో నటుడు శివ బాలాజీ

మణికొండలో ఓటేసిన సినీనటుడు శివారెడ్డి దంపతులు

ఓటు కోసం ఆసక్తిగా పోలింగ్ కేంద్రానికి వస్తున్న ఓ యువతి

ఓటేసిన మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు దంపతులు

ఓటేసిన ఏసీబీ ఏడీజీ సీవీ ఆనంద్ దంపతులు

కేపీహెచ్‌బీ కాలనీ 7వ ఫేజ్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న సినీ నటుడు రాజేంద్రప్రసాద్

యూసుఫ్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో ఓటు వేసేందుకు వచ్చిన ప్రముఖ నటుడు, సాహితీవేత్త తనికెళ్ల భరణి

మలక్‌పేట - సలీంనగర్‌లో ఓటేసిన త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి దంపతులు

పుప్పాలగూడలో ఓటేసిన సినీ నటుడు జగపతిబాబు

ఓటేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం మాజీ కమిషనర్ సి.పార్థసారథి, కుటుంబ సభ్యులు

ఓటేసిన టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్, కుటుంబ సభ్యులు

ఓటేసిన పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్త

ఓటేసిన డీజీపీ రవి గుప్తా, కుటుంబ సభ్యులు

రాంనగర్‌లో ఓటేసిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కుటుంబ సభ్యులు

మణికొండలో ఓటేసిన 'బలగం' సినిమా దర్శకులు వేణు